



# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 17 | ఆగస్టు | 2023 | పేజీలు : 6


## 78 మంది పేదలకు ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ



**త్రిపురారం, ఆగస్టు 16 మనం న్యూస్:** త్రిపురారం మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.11,86,000 విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్.గతంలో కాంగ్రెస్ పార్టీ ఎంతమంది ఇళ్ల పట్టాలు ఇచ్చిందో చెప్పాలి కాంగ్రెస్ పాలిత రాష్ట్రల్లో తెలంగాణలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అమలు చేయలేని కాంగ్రెస్కాంగ్రెస్ నాయకులు తండాలలో నిద్రలు చేస్తే ఏమి లాభం ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరుతెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కి 20మంది సీఎం అభ్యర్థులున్నారు ఎవరు ముఖ్యమంత్రి అభ్యర్థినో వాళ్ళకే అర్థం కానీ పరిస్థితిఒకప్పుడు ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాటలు వినకపోతే కేసులు పెడతామని 6లో...

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశం

**జిల్లా యస్.పి కె.అపూర్వ రావు**

**- ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి**

**- పంక్షనల్ వర్టికల్స్ ను సమర్థవంతంగా అమలు చేయాలి**

**-ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడానికి పోలీస్ అధికారులు,సిబ్బంది పని చేయాలి**



**నల్గొండ -ఆగస్టు 16( మనం ప్రతినిధి) :** జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీ అపూర్వరావు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు.అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. తెలంగాణ రాష్ట పోలీసు శాఖ చేపట్టిన 16 ఫంక్షనల్ వర్టికల్స్ రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన,సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అనుసరించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రొబేషనరీ ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి,అడిషనల్ ఎస్పీ కె.ఆర్.కె ప్రసాద రావు, డి.సి.ఆర్బి డిఎస్పి సైదా నాయక్, నల్లగొండ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి,దేవరకొండ డిఎస్పీ గిరిబాబు,సి.ఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.

# అన్నదాత కౌలు 'కష్టాలు ' తీరేనా..

- **రైతుబంధు వస్తున్న తగ్గని కౌలు రేట్లు**
- **ప్రభుత్వం నుంచి అందని సహకారం**
- **పెరుగుతున్న కౌలు ధరలు**
- **ఇప్పటికే అధికమైన విత్తన, ఎరువుల ఖర్చులు**
- **పంటరుణాలివ్వని బ్యాంకులు**
- **సర్కారు సాయమూ కరవే**
- **భరోసా ఇవ్వని ప్రభుత్వం..**



**అడవిదేవులపల్లి, ఆగస్టు 16, (మనం న్యూస్ ):** ఆరుగాలం పుడమి తల్లిని నమ్ముకుని వ్యవసాయం చేస్తున్న కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారుతోంది. బంగారు తెలంగాణా ను సాధించుకున్న కౌలు కష్టాలు తీరడం లేదు.నాటి నుఁడి నేటి వరకు పాలకులు మారుతున్నా అన్నదాతల కౌలు కష్టాలు మాత్రం తీరడం లేదు. కౌలు దారుల తలరాతలపై మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా తయారైంది రాష్ట్రంలో కౌలు రైతుల పరిస్థితి. రైతు ఎండనక, వాననక, అప్పుచేసి, పుస్తెలమ్మి, రెక్కలు ముక్కలు చేసి ఆరుగాలం శ్రమించి, ప్రపంచానికి తిండి పెట్టే దేవుడు. కనీసం మనిషిలాగ కూడా గుర్తించడం లేదనుకోండి .జిల్లాలో పంటల సాగు కోసం ప్రతీ ఏటా పెట్టుబడులు పెరుగుతునే ఉండడంతో కౌలు రైతులకు మాత్రం కష్టాలే మిగులుతున్నాయి. పంటల సాగు కోసం పెట్టిన పెట్టుబడి అంతంత మాత్రంగానే... వ్యవసాయం మీద ప్రేమతో కౌలు రైతులు భూములకు ఎంత ధరైనా చెల్లించి సాగుకు సన్నద్ధమవుతున్నారు. వీరిని ప్రభుత్వాలు గుర్తించకపోవడంతో తీవ్ర నష్టాల నడుమ బతుకుబండి నెట్టుకొస్తున్నారు. పెరుగుతున్న కౌలు ధరలతో వ్యవసాయం చేసే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాంటి రైతుల గురించి క్లుప్తంగా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. దేశం లో రైతులు రెండు రకాలు. 1. రైతులు 2. కౌలు రైతులు. కాస్తో, కూస్తో సొంత పొలం ఉన్న వాళ్ళు రైతులు. ఏ పొలం లేకుండా జమీందారులు, భూస్వాముల దగ్గర పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసే 2లో...

## కార్యకర్తను ప్రధాని చేసిన కాంగ్రెస్: పటేల్



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 16 మనం న్యూస్:** సామాన్య కార్యకర్తను ప్రధానమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, గౌరవం, ప్రజా సేవను చేయాలంటే సరైన వేదిక కాంగ్రెస్ పార్టీనే అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం 19వ వార్డులో 10వ రోజు గడపగడపకు కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... సిఎం కేసిఆర్ ఉద్యమ ద్రోహులకు పదవులను కట్టబెడుతూ అసలైన ఉద్యమకారులను దూరం పెట్టాడని, బిఆర్ఎస్ పార్టీలో పేద ప్రజలకు న్యాయం జరగదని, మనం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సిఎం కేసిఆర్, మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కుటుంబాలకు లాభం జరిగిందే తప్ప పేద, మద్య తరగతుల వారికి జరిగిందేమిలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ గడిలో బానిసలుగా ఉండటం కన్నా ప్రజాస్వామ్యం ఉన్న పార్టీ కాంగ్రెస్‌లోకి రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మంత్రి చేసిన అభివృద్ధి శూన్యమని ప్రజల మధ్యకు వచ్చే దమ్ములేక కుటుంబ సభ్యులను పంపిస్తున్నాడని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన అనంతరంఏకకాలంలో రూ. 2 లక్షల రైతు రుణమాఫీ, అర్హులకు రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, లక్ష ఉద్యోగాలు మొదటి సంవత్సరమే భర్తీ చేస్తామని, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను పూర్తిగా అమలు చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ది రెడ్డి రాజా, శనగాని రాంబాబు, నామ ప్రవీణ్, వెంకన్న, రమేష్, హరి, మధు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత కౌలు 'కష్టాలు ' తీరేనా..

(మొదటి పేజీ తరువాయి)

వాళ్ళు కౌలు రైతులు. వీరు ఒక నిర్దిష్ట కాలానికి ఆ పొలాన్ని డబ్బులు ఇచ్చో, పంటలో వాట ఇచ్చో ఆ పొలాన్ని కౌలుకు తీసుకుంటారు. కౌలు రైతులకు శాశ్వతంగా పంట భూమి ఉండదు కాబట్టి వారికి కేంద్ర ప్రభుత్వం నుండి గానీ, రాష్ట్ర ప్రభుత్వం నుండి లబ్ధి చేకూర్చే చాలా సహాయాలు రావు. వాటిల్లో ప్రభుత్వ నుండి వచ్చే రైతు భరోసా, సున్నా వడ్డీ పంట రుణాలు, ఇన్పుట్ సబ్సిడీ, వరదలు లాంటి ప్రకృతి విపత్తులు వచ్చినపుడు పంట నష్ట పరిహారం, పంట భీమా లాంటివి ఏవి రావు. ఎందుకంటే అవన్నీ శాశ్వత హక్కు ఉన్న వారికే వస్తాయి. కౌలు రైతులకు రావు.వారికి వ్యవ సాయం అంటే ఎనలేని ప్రేమ. అందుకే సొంతంగా భూమి లేకపోయినా సరే.. కౌలుకు తీసుకుని మరీ పంటలు సాగు చేస్తుంటారు. వ్యవ సాయం అనే జూదంలో తరచూ ఓడిపోతుంటారు. ప్రభు త్వ వైఫల్యాలతో, ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతిని కనీసం సాగు పెట్టుబడులు రాని పరిస్థితి. చేసిన అప్పులు తీర్చే దారి లేక ఆత్మాభిమానం చంపుకోలేక పలువురు రైతులు బలన్మరణాలకు పాల్పడుతున్నారు. కాస్తో కూస్తో ప్రభుత్వం నుంచి చేయూత అందే రైతులే ఆత్మహత్యకు పాల్పడుతుంటే.. ఇక కౌలు రైతుల పరిస్థితి ఎంత ఘోరంగా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు...దీనికి తోడు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, రవాణా తదితర ఖర్చులు పెరిగిన తరుణంలో భూ యజమానులు కౌలు ధరలూ పెంచుతుండటం వారిపాలిట శాపంలా మారింది. దీంతో పంటల సాగు వ్యయం మరింత భారమైందని దింతో కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణలోని ప్రతి ముగ్గురు రైతుల్లో ఒకరు కౌలు రైతులేనని రాష్ట్రంలో కౌలు విస్తీర్ణంపై విస్తృత సర్వేలో తేలింది.ఒక్కో కౌలు రైతు కుటుంబానికి వ్యవసాయం ద్వారా రావాల్సిన సగటు అప్పు రూ.2.9 లక్షలు. ఇందులో 75 శాతం ప్రైవేటు రుణాలపై కౌలు రైతులు ఆధారపడుతున్నారు.

**వసతి భూములకు డిమాండ్... ముందే కౌలు చెల్లింపు**

వసతి ఉన్న భూములకు (పత్తి, మిరప వంటి పంటల)కు కొన్ని ప్రాంతాల్లో ఎకరానికి రూ.20 వేల నుంచి రూ.30 వేల దాకా కౌలు వసూలు చేస్తున్నారు. నల్లరేగడి భూములకు రూ. 30 వేల నుంచి రూ.40 వేల దాకా అడుగుతున్నారు. రాష్ట్రం, జిల్లాలు, మండల స్థాయిలో కలిపి మొత్తం దాదాపు గా కోటిన్నర ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. వీటిలో మూడో వంతు కౌలు విధానంలో సాగవుతున్నాయి. నిరుపేదలు, వ్యవసాయ కూలీలే ఎక్కువగా కౌలుకు సాగుచేస్తున్నారు. వీరు దాదాపు 18 లక్షల మంది ఉన్నట్లు రైతుసంఘాల అంచనా. వీరికి ప్రభుత్వం నుంచి ఎలాంటి రాయితీలు, సాయం, ప్రోత్సాహకాలు, చివరికి పంటరుణాలూ దక్కడంలేదు. అకాల వర్షాలు, అధిక ఎండలు, తెగుళ్లబారి నుంచి పంటను చివరికి ఎలాగోలా కాపాడుకున్నా అంతంతమాత్రం వచ్చే దిగుబడులతో కౌలు, పంట సాగుఖర్చులు, అప్పులు, వడ్డీలకు కట్టేస ఏమీ మిగలడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమిలో పంట పండినా పండకున్నా ముందే కౌలు డబ్బులు చెల్లించాల్సి వస్తున్నందున అప్పుల కోసం తిప్పలు తప్పడం లేదని భారమైన హృదయాలతో తమ గోడును వెల్లడిస్తున్నారు.

**సాగు కష్టం వీరిది... పేరు యజమానులది**


రాష్ట్రవ్యాప్తంగా క్రాప్ బుకింగ్ పోర్టల్ వ్యవస్థ నేపథ్యంలో భూ యజమానుల పేరిటే పంటల వివరాలను 'వ్యవసాయ విస్తరణ అధికారులు'(ఏఈఓ) నమోదు చేస్తున్నారు. దీంతో మద్దతు ధరకు ప్రభుత్వం పంటలను కొనుగోలు చేసేటప్పుడు భూ యజమానుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి. ఇలాంటి సందర్భాల్లో కొందరు తమ ఖాతాల్లో పడిన పంట డబ్బుల నుంచి కౌలు సొమ్మును ముందుగా మినహాయించుకుని తరవాతే కౌలు రైతులకు మిగిలిన సొమ్మును చెల్లిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో మాత్రం మిర్చి, మొక్క జొన్న పంటలను కౌలురైతు విక్రయిస్తే భూ యజమని బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం పంట సొమ్ము జమ చేస్తుంది . ఎకరాకు రూ.5వేలు తమకు అదనంగా ఇస్తేనే తన బ్యాంకు ఖాతా నుంచి డబ్బు తీసి ఇస్తామని కొంత మంది యజమానూలు కౌలు రైతును ఇబ్బందులకు గురి చేస్తున్నారు..






**రైతుబంధు వచ్చినా.....**

జిల్లాలోని 23 మండలాల పరిధిలో సుమారు రెండు లక్షల మంది రైతులున్నారు. వీరిలో సుమారు 35 వేల మంది కౌలు రైతులు ఉన్నట్లు వ య వ సా య ం శా ఖ అ ది, కా ం ు ల అంచనా.ఇప్పటికే సాగు పనులు కూడ ప్రారంభమయాయి.కౌలు రైతులు భూ యజమానులతో కౌలు ధరలు మాట్లాడుకొని సాగు చేస్తున్నారు . రైతుబంధు కింద భూ యజమానులకు పెట్టుబడి సాయం వస్తున్నా కౌలు ధరలు మాత్రం తగ్గడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలతో కౌలు రైతులకు ఏ విధమైన లబ్ధి చేకూరడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. పంటకు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తున్నందున తమను సైతం గుర్తించి రైతుబంధు అమలు చేసేలా చూడాలని నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండల ప్రాంత కౌలుదారులు కోరుతున్నారు.




**కౌలు రైతులకు ప్రమాద బీమా కరువు..**

అసలు కౌలు రైతులు రైతులే కాదని, అసలు అది మా విధానం కాదని పలుసార్లు ప్రభుత్వం స్వయంగా ప్రకటించడం గమనార్హం. వ్యవసాయం చేస్తుండగా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు గానూ కనీసం ప్రమాద బీమా పథకాన్ని కూడా వర్తింపజేయడం లేదు. కౌలు రైతులపై రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుంచి కాఠిన్యాన్నే ప్రదర్శిస్తున్నదనే విమర్శలున్నాయి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని కూడా వారికి అమలు చేయడం లేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆసరా లేకపోవడంతో కౌలు రైతులు ఆర్థికంగా ఎదగడం లేదు.. ఓవైపు ప్రతి ఏటా పెరుగుతున్న పెట్టుబడులు, కౌలు ధరల వల్ల రైతులు కోలుకోలేని పరిస్థితి ఏర్పడ్డది . దీనికి తోడు ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాల వల్ల వచ్చే పరిహారాన్ని కూడా కోల్పోతున్నారు. రైతుబంధు పథకం వచ్చిన తర్వాత వ్యవసాయం చేయని భూములు కలిగిన వారు ఒకే కౌలు రైతుకు గాకుండా తరచూ మారుస్తుండడంతో ఎక్కువగా నష్టాలను ఎదుర్కొంటున్నారు. కౌలు రైతులను రైతులుగా గాకుండా కేవలం వారిని ఓటర్లుగానే రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నదనే విమర్శలున్నాయి.

**భరోసా ఇవ్వని ప్రభుత్వం....**

రైతుబంధు పథకానికి బదులు పంట పండించిన రైతులకు మద్దతు ధరలకు తోడు బోనస్ ఇస్తే కౌలు రైతులకు కూడా ఆర్థికంగా కొంత మేరకు ప్రయోజనం చేకూరేదని రైతు సంఘాల ప్రతినిధులు పలుసార్లు ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం వ్యవసాయం చేసే వాళ్లకు, చేయని వాళ్లకు, సాగుకు పనికి రాని భూములకు కూడా రైతుబంధు ద్వారా వారి ఖాతాల్లో జమ చేస్తున్నది. కానీ కౌలు రైతులను ఆదుకునే విషయమై ప్రభుత్వం నుంచి ఎలాంటి భరోసా లేకపోవడంతో నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు. తాము అధికారంలోకి వస్తే కౌలు రైతులకు కూడా రైతుబంధును వర్తింపజేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ద్వారానైనా ప్రభుత్వంలో ఏమైనా కదలిక వస్తుందని, తమకు ఆదుకుంటారని కౌలు రైతులు భావించినప్పటికీ వారి ఆశ నిరాశే అయ్యింది.

## ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగించుకోవాలిః వరుణ్



**సూర్యాపేట టౌన్ 16 మనం న్యూస్ః** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ అన్నారు. బుధవారం గాజుల మొల్కాపురం గ్రామానికి చెందిన షేక్ రషీద్ ఇటివల రోడ్డు ప్రమాదంలో చేయి విరగడంతో గతంలో బిజెపి ఏర్పాటు చేసిన క్యాంపులో ఉచితంగా ఆయుష్మాన్ భారత్ పథకంలో చేరాడు, ఈ పథకం ద్వారా పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.... ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ పథకంలో చేరి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్సను ఉచితంగా పొందాలని కోరారు. అవగాహనలేని వారు స్థానికంగా ఉన్న బిజెపి నాయకులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూలీలతో కలిసి నాట్లు వేసిన చైర్ పర్సన్



**తిరుమలగిరి ఆగస్టు 16 మనం న్యూస్ః** మున్సిపల్ పరిధిలోని మాలిపురం గ్రామంలో కూలీలతో కలిసి బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ పోతురాజు రజిని వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## లెప్రిసిటి కేసుల కార్యక్రమాన్ని పరిశీలించిన ప్రోగ్రాం అధికారి



**తిరుమలగిరి ఆగస్టు 16 మనం న్యూస్ః** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈ నెల 31 వరకు నిర్వహించే లెప్రిసిటి కేసుల డిటెక్షన్ క్యాంపెన్ ఎల్ సి డి వి కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రాం అధికారి డా. చంద్ర శేఖర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి ఆశ కార్యకర్తలచే ప్రతి కుటుంబ సభ్యులకు శరీరంపై ఏలాంటి స్పర్శలేని మచ్చలను గుర్తించి వారికి ఎండిటి ద్వారా వైద్యం అందించే కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. గ్రామానికి వచ్చే ఆరోగ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని, కుష్టువ్యాధిని సకాలంలో గుర్తిస్తే అంగవైఖల్యం ఏర్పడకుండాచూడవచ్చునని పేర్కొన్నారు. ఆయన వెంట డా. మల్లెల వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, డిడిపిఎం థామస్ ప్రసాద్, సురేష్, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు16(మనం న్యూస్):** సూర్యాపేటలో ఈనెల 20న జరిగే సీఎం కేసీఆర్ ప్రగతి నివేధిక సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్‌లు అన్నారు. బుధవారం అర్వపల్లిలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రి జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం కేసీఆర్ ప్రారంభించి, ఆనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈసమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు మొరిశెట్టి ఉపేందర్, వల్లపు గంగయ్య, బొడ్డు రామలింగయ్య, బైరబోయిన రామలింగయ్య, పొట్టేపాక సైదులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు



# నేరాలను నియంత్రించేందుకే కార్డన్ సర్చ్

**– సీఐ రామలింగారెడ్డి – 1ఆటో, 46ద్విచక్ర వాహనాలు సీజ్**





**హుజూర్‌నగర్, ఆగస్టు16,మనంన్యూస్:** నేరాలను నియంత్రించేందుకే పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు కార్డన్‌సర్చ్ నిర్వహించినట్లు సీఐ రామలింగారెడ్డి అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో బుధవారం తెల్లవారుజామున సీఐ రామలింగారెడ్డి, 7మండలాల ఎస్ఐల నేతృత్వంలో పోలీసులు కార్డన్‌సర్చ్‌ను నిర్వహించారు. సరైన దృవపత్రాలు లేని 46 ద్విచక్ర వాహనాలు, 1ఆటోను సీజ్ చేసి వాటిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ రామలింగారెడ్డి కాలనీ వాసులతో మాట్లాడుతూ... సైబర్ నేరాల పట్ల పూర్తిస్థాయి అవగాహణ కలిగి ఉండాలని, గంజాయి మాధకద్రవ్యాల వలన జరిగే నష్టలను వివరించి మీ ప్రాంతాలలో కొత్తవ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఇటీవల పట్టణంలో తాళాలు వేసి ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ దాడులలో 7 మండలాల ఎస్ఐలు, 55మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మాపురం–సంగెం రోడ్డు నిర్మాణ పనులకు రూ. 20కోట్లు మంజూర్‌పై హర్షం



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు16(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం–నూతనకల్ మండలం సంగెం వరకు రోడ్డు నిర్మాణ పనులకు రూ. 20కోట్లు మంజూరు చేయడం పట్ల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్బంగా ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, మొరిశెట్టి ఉపేందర్, ఎర్ర నర్సయ్య, బొడ్డు రామలింగయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరుతో బహుజన భూములు దోచుకుంటే సహించం



**పాలకీడు,ఆగస్టు16,మనంన్యూస్:** మండల పరిధిలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో నిర్మించ తలపెట్టిన పల్లె దవాఖాణ స్థలాన్ని అభివృద్ధి పేరుతో భూములు దోచుకుంటే సహించేది లేదని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధికి బహుజన సమాజ్ పార్టీ అడ్డుపడదు కానీ అభివృద్ధి పేరుతో అరాచకాలు, దళితుల భూములు గుంజుకుంటే సహించేది లేదని గ్రామంలో సర్వే నెంబర్ 103లో 2గుంటల ప్రభుత్వ భూమిలో పల్లె దవాఖాణ నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్దం చేసి మంగళవారం మగ్గు పోసి పనులు ప్రారంభించారని గత కొన్ని సంవత్సరాలుగా దళితుల అధీనంలోని ప్రభుత్వ భూమిలో పల్లె దవాఖాణ ఎల్లా కడతారని ప్రశ్నిస్తూ ఆ స్థలంలో వారికి ఇండ్ల స్థలాలను, కమ్యూనిటీ హాల్‌కి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు పాల్గొన్నారు.

## సూర్యాపేటల జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయండి



**తుంగతుర్తి, ఆగస్టు16(మనం న్యూస్):** తుంగతుర్తి మండల కేంద్రంలోని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ ఆదేశానుసారం ఈనెల 20వ తేదిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సూర్యాపేట కలెక్టరేట్ ఆఫీసు, ఎస్పీ ఆఫీస్, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. తుంగతుర్తి మండలానికి జన సమీకరణ కోసం నాలుగు వేల మందిని సమీకరించుకొని కార్యకర్తలు ఈసభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొంగరి శ్రీను, పులుసు వెంకటనారాయణగౌడ్, దుర్గయ్య, రాములు, వెంకటేశ్వర్లు, రమేష్, రవికుమార్, సాయికిరణ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట, మధ్యానికి అడ్డాలుగా విద్యాలయాలు



**నడిగుడెం ఆగస్టు 16 మనం న్యూస్:** విద్యాలయాలను దేవాలయాలుగా భావించే పాఠశాలలో కొందరు ఆకతాయి యువకులు అర్ధరాత్రి వరకు పాఠశాల, సెగ్రిరిగేషన్ షెడ్, రైతు వే దికల్లో మధ్యం సేవిస్తు ప్రభుత్వ పాఠశాలలను మందు త్రాగడానికి, పేకాటకు అడ్డాలుగా మార్చుకుంటున్నారు. మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో పేకాట ఆడుతూ, మరోపక్క మధ్యం సేవించి మందు బాటిళ్లను ద్వంసం చేయడం వల్ల గాజు పెంకలు గుచ్చుకుని విద్యార్థులకు గాయాల బారిన పడుతున్నారు. సంబంధిత విద్యాధికారులు గ్రామపెద్దలు పట్టించుకోకపోవడంతో ఆకతాయి మూక పాఠశాలల్లో మద్యం సేవించి, సిగెరేట్లతోపాటు గుట్కా, మదాక ద్రవ్యాలను సైతం ఉపయోగిస్తున్నారని, పేరుచెప్పేందుకు ఇష్టపడని విద్యార్థులు విలేకరులకు సమాచారం చేరవేశారు. పాఠశాల యాజమాన్యం చూసి చూడనట్లుగా విద్యార్థులలో క్రమశిక్షణ లోపిస్తుందని, మత్తుకు బానిసలై సమాజానికి హని కల్గిస్తారని, అలాంటివాటిని ముందే పసిగట్టి విద్యా వ్యవస్థలో క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించి, ఇలాంటి వాటి పట్ల అవగాహన కూడా కల్పించాలని పలువురు తల్లిదండ్రులు కొరుతున్నారు.

## సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి



**గరిడేపల్లి,ఆగస్టు16, మనంన్యూస్:** సాగర్ ప్రాజెక్ట్‌లో 518అడుగుల నీటిమట్టం ఉందని వెంటనే సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎడమ కాలువ పరిధిలోని హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 25వేల ఏకరాలు పైన ఆయకట్టు బోర్లు, బావుల క్రింద వరిపంటలు సాగుచేస్తున్నారని, ఎండలు తీవ్రంగా ఉండటంతో బోర్లు, బావుల్లో నీరు 2,3 గంటలకే అడుగంటి పోతున్నాయన్నారు. సాగర్‌డ్యాంలో 500అడుగుల లోపు నీరు ఉన్నప్పుడు సాగునీరు విడుదల చేసిన సందర్భంగా గుర్తు చేశారు. రైతులు వర్షాలకై ఆకాశం వైపు, సాగర్ నీటి విడుదల కై ప్రభుత్వం వైపు చూస్తున్నారని, ఈ వారంలో నీటిని విడుదల చేయకుంటే బోర్లు, బావులు పూర్తి అడుగంటిపోయి వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం రైతాంగ పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే నీటిని విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యవర్గసభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, నాగయ్య, శ్రీనివాస్, వెంకన్న, ఆంజనేయులు, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల డాక్టర్ దేవదాస్ మృతి బాధాకరం

**– దేవదాస్ మృతి పట్ల సీపీఎం నివాళులు**



**హుజూర్ నగర్,ఆగస్టు16 ,మనంన్యూస్:** నిరుపేదల డాక్టర్‌గా పేరుపొందిన కొంగర దేవదాస్ మృతి బాధాకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి నాగారపు పాండు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో 35సంవత్సరాలకు పైగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా నిరుపేదలకు వైద్యసేవలందించిన గొప్పవ్యక్తి కొంగర దేవదాస్ బుధవారం విజయవాడలో మృతి చెందగా హుజూర్‌నగర్ పట్టణ సీపీఎం నాయకులు విజయవాడలో జరిగిన దేవదాస్ అంతిమయాత్రలో పాల్గొని ఘననివాళులర్పించారు. దేవదాస్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీసభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, సీఐటీయూ నాయకులు శీలం శ్రీను, పాశం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# "బిఆర్ఎస్ పార్టీలోకి జోరుగా వలసలు"

## –అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం – ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**చింతపల్లి ఆగస్టు 16( మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలం హరిజనపురం చెందిన 100మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అని, దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్య మంత్రి కేసీఆర్ అని అన్నారు.దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. అందిస్తున్నామన్నారు.యావత్ భారత దేశం ముఖ్యమంత్రి కేసీఆర్ కోసం నిరీక్షిస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రజా సంక్షేమ పథకాలన్నే పకడ్బందీగా అమలవుతున్నాయంటూ కితాబిచ్చారు. దేశ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించిన కేసీఆర్ పాత్ర కీలకం కానుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రతీసంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేం దుకు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలని ఆయన పిలుపు నిచ్చారు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు.. బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న ప్రతీసంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్త ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 9ఏండ్ల కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో లిబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు, మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొపిడి కిష్టారెడ్డి, ప్రదాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,సర్పంచ్ దామర సత్యవతి, మండల పార్టీ ప్రచార కార్యదర్శి వర్కాల గ్రామ సర్పంచ్ వింజమూరి రవి,బి.సి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్,బిఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం అధ్యక్షురాలు సుమతి రెడ్డి,ఉడుత అక్రం యాదవ్, కుంభం శ్రీశైలం గౌడ్,దండెకార్లి ప్రసాద్,ముద్దం జోగయ్య,దర్శనం సైదులు,బాదేపల్లి నిరంజన్, బొడ్డుపల్లి కృష్ణ,సిమర్ల శ్రీను ,దుబ్బ యాదయ్య,నల్ల సైదులు,తంగాళ్ళ లక్ష్మయ్య, ముస్కు వల్లయ్య,చిలుముల్ల ఇద్దయ్య, పాల్గొన్నారు

## వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**బీబీనగర్: ఆగష్టు16, (మనం న్యూస్) :** మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన కనకబోయిన నర్సింహా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బుధవారం వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కడెం జంగయ్య, ఆరుముళ్ళ రమేష్, ఎస్ఎంసీ చైర్మన్ కనాకబోయిన రాజమల్లేశ్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి దూసరి మహేష్ గౌడ్, మాజీ కార్మికశాఖ అధ్యక్షుడు శ్యామల లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు వగల్దసు శ్రీనివాస్, దేశం అశోక్ గౌడ్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు గాండ్ల బాలరాజు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడెం కిరణ్ కుమార్, మాజీ యూత్ వింగ్ అధ్యక్షుడు ఎర్కల వేణు గౌడ్, ఉప్పల రాజు, కుతాడి బాలు నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ తోనే ప్రగతి సాధ్యం

### – శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి



**చింతపల్లి ఆగస్టు 16( మనం న్యూస్):** సిఎం కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం ప్రగతి సాధిస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకులు గడ్డం శేఖర్ గౌడ్ జన్మదిన వేడుకల సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ నేతృత్వంలో సుఖేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి కోసం నిరంతర కృషి చేసిన ఘనత సుఖేందర్ రెడ్డికే దక్కిందన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు పూర్తి చేసి జిల్లా ప్రజలకు సాగుతాగునీరు తీసుకొచ్చేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. దేవరకొండ ఖిల్లా పై బీఆర్ఎస్ జండా ఎగరవేయుటకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి , రైతుబంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు , బీసీ సెల్ మండల అధ్యక్షుడు అండేకార్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొల్లు వెంకటేశ్వరరావు

**కోదాడ,ఆగష్టు 16 మనం న్యూస్:**



టీ టీడీపీ తెలుగు రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోదాడ నివాసి కొల్లు వెంకటేశ్వరరావును టీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియమించారు.ఈ సందర్భంగా కొల్లు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్,జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు,తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు కాపా కృష్ణమోహన్ రావు,టిడిపి నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి, కోదాడ అసెంబ్లీ ఇంచార్జ్ ఓరుగంటి ప్రభాకర్ లకు కృతజ్ఞతలు తెలియజేసారు.రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై రైతు ఉద్యమాలు నిర్వహించి వాటి పరిష్కారం కొరకు కృషి చేస్తానని చెప్పారు.

## అక్రమంగా అరెస్టు చేసిన ఎంపీ ఆర్ కృష్ణన్న ను వెంటనే విడుదల చేయాలి

### – పల్లగొర్ల మోదీరాందేవ్



**వలిగొండ, ఆగస్టు 16 (మనం న్యూస్):**
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న అక్రమ అరెస్టును బీసీ విద్యార్థి సంఘం ఖండిస్తుందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ ఆర్ కృష్ణన్నను వెంటనే విడుదల చేయాలని లేకుంటే ఈ ప్రభుత్వానికి మూల్యం చెల్లించక తప్పదు అని, 24 గంటల్లో విడుదల చేయకపోతే రాస్తారోకోలు, ధర్నాలు, బస్సులు దాహనాలు ప్రభుత్వ ఆఫీసులు ధ్వంసం తప్పదని, రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామని, ఎస్సీ ఎస్టీ బీసీల ఆశాజ్యోతి, స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, సంక్షేమ హాస్టల్లో ప్రదాత ఎంపీ ఆర్ కృష్ణన్న గత 50 సంవత్సరాలుగా అలుపెరుగని ఉద్యమాలు చేస్తూ ప్రభుత్వం ఏదైనా మెడలు వంచి పేద ప్రజల కోసం 14 వేల పైచిలుకు ధర్నాలు 3000 పైచిలుకు జీవోలు సాధించిన ఏకైక వ్యక్తి ఎంపీ ఆర్ కృష్ణన్న, అవుట్ సోర్సింగ్ వారిని రెగ్యులర్ చేయాలని 20 వేల మందితో నిరసన కార్యక్రమం చేస్తే అక్రమంగా అరెస్టు చేయడం దౌర్భాగ్యం అన్నారు. వెంటనే విడుదల చెయ్యాలని, లేకుంటే ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తాం అని హెచ్చరించారు.

## ఐజేయు నుండి టియుడబ్ల్యూజె 143 యూనియన్ కి భారీ చేరికలు

### – యూనియన్ సభ్యత్వం తీసుకున్న సీనియర్ జర్నలిస్టు పిడమర్తి గాంధీ, గంధం రాము, వేణుగోపాలు,చలిగంటి దామోదర్.



**కోదాడ,ఆగష్టు16 మనం న్యూస్:** ఐజేయు నుండి టియుడబ్ల్యూజె 143 యూనియన్ కి భారీగా చేరినారు జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ టిడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ మాత్రమేనని జిల్లా ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాస్ రావు లు అన్నారు.ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు సంఘం నుండి సభ్యత్వాన్ని రద్దు చేసుకొని, తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ టిడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ లోకి వచ్చిన సీనియర్ జర్నలిస్ట్ పిడమర్తి గాంధీ,గంధం రాము,వేణుగోపాలు,చలిగంటి దామోదర్ లు జిల్లా ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్నారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ...ప్రభుత్వ వారధిగా ఉంటూ నిత్యం జర్నలిస్టు సమస్యలపై మరియు ఇండ్ల స్థలలకై పోరాడుతున్న యూనియన్ టి డబ్ల్యూ జే హెచ్ 143 మాత్రమే అన్నారు.యూనియన్ యొక్క విధి విధానాలకి ఆకర్షితుడై యూనియన్ లో సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు.అనంతరం నూతనంగా సభ్యత్వం తీసుకున్న గాంధీ,రాము,వేణుగోపాల ు,దామోదర్ లకు పలువురు యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు పడిశాల రఘు,టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు సంపత్,టీయూడబ్ల్యూజే హెచ్ 143 నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మాతంగి సురేష్,ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు వెన్నబోయిన పూర్ణచందర్ రావు,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్,ఎలక్ట్రాన్ మీడియా ఉపాధ్యక్షులు చింతలపటి సురేష్,కొలిచలం నరేష్,హారిష్ తదితరులు పాల్గొన్నారు...

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి



**వేములపల్లి, ఆగస్టు 16( మనం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని శెట్టిపాలెం శివారు వద్ద నార్కట్పల్లి అద్దంకి రహదారిపై బుధవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శెట్టిపాలెం శివారు వద్ద బుధవారం ఉదయం 5 గంటల మధ్య గుర్తుతెలియని ఓ మహిళ రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనము మహిళను ఢీ కొట్టి ఆమె ఆమెపై వెళ్లడంతో మోహము గుర్తు పట్టలేనంతగా నిజ్జు నుజ్జు అయిందన్నారు. మృతురాలి వయస్సు సుమారు30-35 సంవత్సరాల వయసు ఉంటుందని, ఆమెవ్రేలికి వినాయకుడి బొమ్మ గుర్తుగల ఉంగరాన్ని ధరించిందన్నారు. కుడిచేతి మీద 'శ్రీ అని" త్రిశూలం" బొమ్మగల పుట్టుమచ్చ ఉందని, కాళ్లకు మెట్టెలు పట్టీలు ధరించి ఉందన్నారు. ఆమె వంకాయ ఎరుపు రంగు చీరతోపాటు తెలుపు రంగు జాకెట్టు ధరించి ఉందని, ఎరుపు రంగు గల చున్నీ ముఖానికి ధరించి ఉందన్నారు.

## యూత్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో రియల్ జ్యూస్ పంపిణీ

**మర్రిగూడ,ఆగస్టు 16,మనం న్యూస్:** యూత్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో మర్రిగూడ మండలంలో చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు అందరికీ 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యూత్ సభ్యులు రియల్ జ్యూస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సుమారుగా మండలం లోని అన్ని గ్రామాల విద్యార్థుల కి 2500 వరకు విద్యార్థులు ఉండగా అందరికి ఈ జ్యూస్ అందించారు. ఈ జ్యూస్ విలువ సుమారు 250000 వరకు ఉంటుందని అంచనా ఈ సందర్బంగా సభ్యులు మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తిగా ఈ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. గత 6 సంవత్సరాలు ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్షము గా పని చేస్తున్నాం అని నిరుపేద విద్యార్థుల సంక్షేమం స్కూల్ కిట్స్ విద్యార్థుల కి అవసరం అయిన విద్యా సామాగ్రి అందిస్తూ మేము పని చేస్తున్నాం అని తెలిపారు.విద్యా రంగం లో వెనకపడిన నిరుపేదలకి మేమున్నాం అంటూ ముందు కు వస్తున్నాం అని తెలిపారు. అదే విదంగా రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు నిరహిస్తూ ఉన్నామని తెలిపారు.మిగతా యువత అంత స్వామి వివేకానంద ని స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మర్రిగూడ గ్రామ యువత,



దామోదర్, అంజి, రఘు, రమేష్, శ్రీశైలం, మారి, శేఖర్, దశరథ్, మోహన్, శ్రీకాంత్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ముకుల్ వాస్నిక్ ను కలిసిన పాశం నరేష్ రెడ్డి

**నల్గొండ ఆగస్టు 16( మనం ప్రతినిధి ) :** ఎ సి సి ప్రధాన కార్యదర్శి, మాజీ కేంద్రమంత్రి ముకుల్ వాస్నిక్ ను నల్గొండ జిల్లా డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి బుధవారం న్యూఢిల్లీలో కలిశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రాహుల్ గాంధీ భారత్ జూడో పాదయాత్ర తో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి మరియు రాహుల్ గాంధీ కి ప్రజలలో ఆదరణ పెరిగింది అని చెప్పారు.తెలంగాణ జరగనున్న ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రత్యేక దృష్టి తో వ్యవహరించినట్లయితే, బి ఆర్ ఎస్ అసమర్థ, అవినీతి అరాచక పాలనకు చరమగీతం పాడడం ఖాయం అని అన్నారు.తెలంగాణ లో టిఆర్ఎస్ కేంద్రం లో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టకపోతే దేశ భవిష్యత్తు అంధకారం లోకి వెళ్లి పోతుందని ప్రధాన కార్యదర్శి దృష్టికి తెచ్చారు.యువకులు నిరుద్యోగులు, మేధావులు, కార్మికులు, ఉద్యోగ సంఘాల మద్దతు కూడగట్టి కాంగ్రెస్ పార్టీ విజయానికి పునాదులు వేయాలని ముకుల్ వాస్నిక్ ను కోరడం జరిగింది.వివిధ వర్గాల వారికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించి, వారి మద్దతు తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పథకాలు వేయాలని సూచించారు.



## సొంత ఖర్చుతో మట్టి రోడ్డు నిర్మాణ పనులు







**వేములపల్లి ఆగస్టు 16 ( మనం న్యూస్ ):**సొంత ఖర్చుతో మట్టి రోడ్డు నిర్మాణ పనులు చేయడం జరిగిందని పదవ వార్డ్ నెంబర్, బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పేరెల్లి నగేష్ తెలిపారు. బుధవారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో ఉపసర్పంచ్ రెమడాల కరుణాకర్ తో కలిసి రోడ్డును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మొల్కపట్నం గ్రామంలోని గోదాముదద్ద గుంతలు గా ఉన్న రోడ్డుపై ట్రాక్టర్లతో మట్టిని తరలించి గుంతలను పూడ్చి చదును చేయడం జరిగిందని అన్నారు . దీనికోసం సుమారు పదివేల రూపాయలతో రోడ్డు పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. మరమ్మతులు చేయడంతో రాకపోకలకు అంతరాయం లేకుండా ఉండడంతో గోదాం కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## సాగర్ హైదరాబాద్ రోడ్డు ప్రమాదంలో 8 మందికి తీవ్ర గాయాలు ఒకరు మృతి



**చింతపల్లి ఆగస్టు 16 (మనం న్యూస్):** హైదరాబాద్ నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై రెండు వాహనాలు ఎదురెదురుగా బలంగా ఢీకొన్న సంఘటనలో 8 మందికి తీవ్ర గాయాల పాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. తెలిపిన వివరాల ప్రకారం.......... హైదరాబాద్ రెండు కుటుంబాలు పులిపాటి అంజమ్మ నాగరాజు చందన కేతన్ భాస్కర్ రమేష్ తిప్పమ్మ రెండు వేరు కార్లలో బయలుదేరారు. కాల్వపల్లి గ్రామానికి వెళ్లి వారి బంధువులను కలుసుకొని యుగక్షేమాలు తెలుసుకున్నారు. అక్కడి నుంచి నేరుగా నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లో ఇటీవల వారి బంధువు మృత్యువాత విషయం తెలుసుకునే కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంగళవారం దేవరకొండ నుంచి హైదరాబాద్ కు తిరుగుపైనమయ్యారు. హైదరాబాద్ నుంచి కొండమల్లేపల్లి వైపు వెళ్తున్న కారు వ్యాన్లను బలంగా ఎదురెదురుగా ఢీకొట్టడం జరిగింది. ఈ సంఘటనల్లో 8 మందికి తీవ్ర గాయాలైనాయి మరొకరి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. టిఆర్ఎస్ యువజన నాయకులు బాదేపల్లి పులి రాజు గౌడ్ ఈ విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి ప్రత్యక్షంగా వెళ్లి క్షతగాత్రులను వెంటనే దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. ఈ విషయంపై చింతపల్లి ఎస్సై సతీష్ రెడ్డి వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు చేయడం లేదని స్పష్టం చేశారు.

## ఆర్టీసీ బస్సు ఆటో డీ ఇద్దరికీ గాయాలు

**నాగార్జునసాగర్ ఆగస్టు 16 మనం న్యూస్ :** నాగార్జునసాగర్ హిల్ కాలనీ శివాలయం కు ఎదురుగా హిల్ కాలనీ బస్టాండ్ నుండి నల్లగొండ వైపు వెళ్తున్న టీఎస్ 5 యు డి 5996 వాహనం మల్లెపల్లి నుండి మాచర్ల వైపు వెళ్తున్న టీఎస్ 5 యు డి8965 టాటా మ్యాజిక్ వాహనములు ఎదురెదురు ఢీకొట్టడంతో టాటా మ్యాజిక్ లో ఉన్నటువంటి ఇద్దరికీ గాయాలు కాగా ఒకరిని నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విజయపురి టౌన్ ఎస్సై దర్యాప్తుఅనంతరం కేసు వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.



## ఘనంగా ఎమ్మెల్యే సునీత జన్మదిన వేడుకలు



**గుండాల, ఆగస్టు 16 (మనం న్యూస్):** ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజున మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ ఆవరణలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జిల్లా కోఆప్షన్ నెంబర్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ గార్లపాటి సోమిరెడ్డి మందడి రామకృష్ణారెడ్డి వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, సంఘీ వేణుగోపాల్ మూగల శ్రీనివాస్ దార సైదులు గోల్కొండ రాములు పాల అబ్బులు గిరి కత్తుల శ్రీనివాస్ ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 16 (మనం న్యూస్):** మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్, యాస రంగారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ కోరే భిక్షపతి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు లాగ్గాని రమేష్ గౌడ్, మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, సర్పంచ్ లు నాయిని నర్సింహారెడ్డి, ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, ఆత్మకూరు(ఎం) పట్టణ అధ్యక్షులు కోరే వెంకన్న, యువజన విభాగం మండల అధ్యక్షులు ప్రతికంఠం శాంతన్ రాజ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



## ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతి పత్రం అందజేత



**భువనగిరి, ఆగస్టు 16 (మనం న్యూస్):** కేంద్రీయ విద్యాలయం లో నెలకొన్న సమస్యలు సత్వర పరిష్కారం అయ్యేటట్లు చూడాలని బుధవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ బోట్ పొతనక్ ప్రమోద్ కుమార్, సామాజిక వేత్త పిన్నింటి స్టాన్లీ, ఎండి హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రచారం నిర్వహించాలి

## - ఎన్నికల ప్రధాన అధికారి సర్ఫరాజ్ అహ్మద్

**భువనగిరి, ఆగస్టు 16 (మనం న్యూస్):** ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఓటు ప్రాముఖ్యతపై ప్రణాళికాబద్ధంగా ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర జాయింట్ ఎన్నికల ప్రధాన అధికారి సర్ఫరాజ్ అహ్మద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం నాడు రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణ సమీపిస్తున్న నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్అవుట్ పెరిగే దిశగా అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లోకి ఎన్నికల కమిషన్ సందేశం విస్తృతంగా వెళ్ళే విధంగా వినూత్న రీతిలో ప్రచారం చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్అవుట్ పెంచేందుకు అనుసరించే వ్యూహం, చేపట్టే కార్యక్రమాలపై నివేదిక సమర్పించాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రచారం చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థలలో ప్రత్యేక ఎలక్టోరల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ఓటరు ప్రాముఖ్యత పై విస్తృత ప్రచారం కల్పించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన ఓటరు నమోదు అంశంలో లింగ నిష్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నూతన మహిళా ఓటర్ల నమోదు విస్తృతంగా జరిగేలా చూడాలని, ప్రతి పోలింగ్ బూత్ వారిగా ఓటరు జాబితాలో లింగ నిష్పత్తి గమనించి తక్కువ ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లకు




ఓటర్ గుర్తింపు కార్డులు ముద్రించి అందించాలని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లు, ముద్రించిన ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని, ఆగస్టు 15 నాటికి మంజూరు చేసిన ఓటరు గుర్తింపు కార్డులు త్వరగా ముద్రణ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రింటర్లతో సమన్వయం చేసుకొని త్వరగా పంపిణీ చేసేలా చూడాలని అన్నారు. జిల్లాలో మూడవ జెండర్ ఓటరు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రెండవ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల కంటే ముందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, రెండవ ఓటరు సవరణ షెడ్యూలుపై సమాచారం అందించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జిల్లా కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, డిప్యూటీ తహసిల్దార్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# 78 మంది పేదలకు ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ

**(మొదటిపేజీ తరువాయి)**

బెదిరింపులకు దిగజారిన కాంగ్రెస్ పార్టీనా నాగార్జునసాగర్ నియోజకవర్గం లో ప్రతి పేదలకు న్యాయం చేస్తా ఎమ్మెల్యే నోముల భగత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ పథకం అమలు చేయాలన్న తెలంగాణలో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలంటే ఎవరికి సలాములు కొట్టే అవసరం లేదుసీఎం కేసీఆర్ పథకాలపై గ్రామాల్లో ప్రజలు చర్చలు పెట్టాలి కాంగ్రెస్ పాలనాకు, బీఆర్ఎస్ పాలనకు తేడా తెలియజేయాలి తెలంగాణ లోని ప్రజలు మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గం ప్రజలు మళ్లీ సీఎం కేసీఆర్ ను ఆశీర్వదించాలి. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, పాక్స్ చైర్మన్ జయరాం నాయక్, మండల పార్టీ అధ్యక్షులు బహునూతల నరేందర్, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, దళిత బంధు జిల్లా డైరెక్టర్ మడుపు వెంకటేశ్వర్లు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పామోజీ వెంకటాచారి, మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య, మాజీ ఎంపీపీ దూళిపాలా రామచంద్రయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అవిరెండ్ల సైదులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు దస్తగిరి, సర్పచ్లు చెమట మట్టయ్య, మద్దూరి శ్రీనివాస్, కలగాని శ్రవణ్,చెవుల రామయ్య ,సుభాష్ రెడ్డి, అడిమయ్య,ఎంపీటీసీ అంబటి రాము,మార్కెట్ డైరెక్టర్ తిక్కన పోయిన నాగరాజు, దైద రవి,త్రిపురారం మండలం మహిళ ప్రధాన కార్యదర్శి వనజ, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బొలిశెట్టి వెంకటేశ్వర్లు, రాయనబోయిన వెంకన్న, చంద్రమోహన్, రాములు, నాగయ్య,విజయ, పండు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలి

## -మోత్కూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటైతే భవిష్యత్ లో నియోజకవర్గం కూడా అవుతుంది
## -రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సామేల్

**మోత్కూర్, ఆగస్టు 16 (మనం న్యూస్):** మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేసేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నందున మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్ డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూరు ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడిన నాడే మోత్కూరు పంచాయతీ సమితిగా, తాలూకా కేంద్రంగా ఉందని, మాజీ మంత్రి పురుషోత్తంరెడ్డి లాంటి హేమాహేమీలే మోత్కూరు పంచాయతీ సమితి ప్రెసిడెంట్లుగా పని చేశారని, ఇరిగేషన్, ఆర్అండ్ బీ శాఖలకు కూడా డివిజన్ కేంద్రంగా ఉందని తెలిపారు. మోత్కూర్ లో సబ్ రిజిస్ట్రార్, మార్కెట్, రవాణా సదుపాయం, చుట్టూ బిక్కేరు వాగు, మూసీనదులతో నీటి వసతి లాంటి అన్ని రకాలుగా వసతులు ఉన్నాయన్నారు. 2013లో అడ్డగూడూరు మండలం కోసం కొట్లాడి మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి మండలం ఏర్పాటుకు కృషి చేశానని, ఈ ప్రాంత బిడ్డగా ఇప్పుడు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం పోరాడతానన్నారు. అమ్మనబోలు మండలం కోసం అక్కడి ప్రజలు కొట్లాడుతున్నారని, వలిగొండ మండలంలోని వేములకొండను మండలం చేయాలని, ప్రభుత్వం వాటిని మండలాలుగా ఏర్పాటు చేసి మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం), మోటకొండూర్ మండలాలను కలిపి మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేశారు. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆలేరు డివిజన్ కోసం గుండాల, మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం) మండలాలను కలిపే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిసిందని, ఎట్టి పరిస్థితుల్లో అందుకు ఒప్పుకునేది లేదన్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో రామన్నపేట రద్దయినప్పుడు మోత్కూరు నియోజకవర్గం అయ్యేందుకు అన్ని అవకాశాలు ఉన్నా అన్యాయం జరిగిందని, ఇప్పుడు డివిజన్ ఏర్పాటులో అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని, మోత్కూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటైతే




భవిష్యత్ లో నియోజకవర్గం కూడా అవుతుందన్నారు. రెవెన్యూ డివిజన్ సాధన కోసం త్వరలోనే అన్ని రాజకీయ పక్షాలు, కుల సంఘాలు, ఉద్యోగులు, మేధావులతో మోత్కూరులో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తానని, ఆ ప్రాంత ప్రజలు డివిజన్ సాధన కోసం ఉద్యమించాలని కోరారు. మోత్కూరు పీహెచ్ సీని వంద పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేసి పోస్టుమార్టం నదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. వర్షాలకు రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, వెంటనే వాటిని మరమ్మతు చేయాలన్నారు. ఏళ్లు గడుస్తున్నా బునాదిగాని కాల్వ పూర్తి కావడం లేదని, కాల్వ సాధన కోసం గతంలో వలిగొండలో నిరాహార దీక్ష, 8 గంటల రాస్తారోకో చేశామని, సాగునీరు వస్తుందని ఈ ప్రాంత రైతాంగం ఆశలు అడియాశలవుతున్నాయని, కాల్వను పూర్తి చేసి బస్వాపూర్ కు లింక్ చేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. శాలిగౌరారం మండలంలో ఆసిఫ్ నెహర్ కాల్వతో ఐదు గ్రామాలకు సాగునీరు అందుతుందని, ఆ కాల్వ పనులు మొదలు కావడం లేదని, వెంటనే కాల్వ పూర్తి చేయాలన్నారు. ఎలాంటి వసతులు లేకున్నా నాగారంలో సీఐ సర్కిల్ ఏర్పాటు చేశారని, అన్ని వసతులు ఉన్న మోత్కూరును రెవెన్యూ డివిజన్ తో పాటు పోలీస్ సర్కిల్ చేయాలని డిమాండ్ చేశారు. తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనక్కి నెట్టివేయబడిందని, ఈ ప్రాంతంపై అవగాహన ఉండి ఇక్కడి నాయకుడు ఎమ్మెల్యేగా ఉంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. అడ్డగూడూరు మాజీ సర్పంచ్ కూరాకుల యాదగిరి, కూరెళ్ల ఉప్పలయ్య ఆయన వెంట ఉన్నారు.

# చెక్ డ్యాంను నాసిరకంగా నిర్మించడంతో పగుళ్లు పట్టి దెబ్బతింది

## - ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సదర్శాపురంలో చెక్ డ్యాం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు



**మోత్కూర్,ఆగస్టు 16 (మనం న్యూస్):**మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామంలోని బిక్కేరు వాగులో నిర్మించిన చెక్ డ్యాం నాణ్యత లేకుండా నిర్మించారని, నాణ్యత లేకుండా నిర్మించడంతో కొద్దిపాటి వరద నీటికే చెక్ డ్యాం దెబ్బతిన్నదని సీపీఎం మోత్కూరు, గుండాల మండలాల కార్యదర్శులు గుండు వెంకటనర్సు, మద్దెపురం రాజు ఆరోపించారు. సీపీఎం మోత్కూరు, గుండాల మండలశాఖల ఆధ్వర్యంలో బుధవారం సదర్శాపురం చెక్ డ్యాం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెక్ డ్యాంను నాసిరకంగా నిర్మించడంతో పగుళ్లు పట్టి దెబ్బతిన్నదని, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బిక్కేరు వాగులో చెక్ డ్యాం నిర్మాణం ద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం రూ.6.09 కోట్ల నిధులు ఖర్చు చేసిందని, అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా నాణ్యత లేకుండా నిర్మించడంతో పగుళ్లు పట్టిందని, రక్షణ గోడ దెబ్బతిని కొట్టుకపోయిందని, నీరు లీకేజీ అవుతుందని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి చెక్ డ్యాంను పునర్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దడిపెల్లి ప్రభాకర్, సత్యనారాయణ, ఎండి. ఖలీల్, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, వడ్డెపల్లి లక్ష్మణ్, నిఖిల్, సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# దోబీ ఘట్ నిర్మాణానికి శంకుస్థాన చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, ఆగష్టు 16(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో రూ. 2 కోట్లతో నిర్మించనున్న దోబీ ఘట్ నిర్మాణానికి శంకుస్థాన చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అనంతరం శ్మశాన వాటిక లో జరుగుతున్న పనులను పరిశీలించారు. చిట్యాల పట్టణానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు రూ. 7 లక్షల రూపాయల మైనార్టీ మరియు ఎస్సీ కార్పొరేషన్ రుణాలను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి,కౌన్సిలర్స్, బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రజక సంఘం నాయకులు రజకులు పాల్గొన్నారు.

# సమాజహితమే పరమావధి కావాలి : ఇస్మాయిల్

**ఆత్మకూర్(ఎస్), ఆగస్టు16(మనం న్యూస్):** సమాజహితమే పరమావధిగా జర్నలిస్టులు బాధ్యతాయుత పాత్ర పోషించాలని ఇండిన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ ఉపాధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే రాజకీయాలు సాగుతున్నాయని ఉన్మాద చర్యలతో కొన్ని శక్తులు ప్రజల మధ్య చిచ్చు పెట్టి శాంతి యుత వాతావరణాన్ని హింస వైపు మళ్లించేందుకు కుట్రలు పన్నుతునానయని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ప్రజల్లో చైతన్యం నింపడం కోసం కృషి చేయలని కోరారు. అలాగే గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల ఇండ్ల సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. జిల్లాల్లో చాలా చోట్ల స్థానిక శాసనసభ్యులు మంత్రులు జర్నలిస్టుల ఇండ్ల సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో భూపతి రాములు, జలగం మల్లేష్, జంగ జానయ్య, చంద్రశేఖర్, మడ్డి మల్లేష్, సైదులు, వెంకటగిరి, కృష్ణ, జల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.